దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)

డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన

ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2016-2017

# " శ్రీ దుర్ముఖి నామ సం॥ర రాశి ఫలితాలు "

మీకు ఉచితంగా అందిస్తున్న వారు



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)

www.oursubhakaryam.com



# 2016-17 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర మేషరాశి రాశి ఫలితాలు

**ఆదాయం:02 రాజపూజ్యం : 01 వ్యయం :08 అవమానం : 07**

మీ జన్మనక్షత్రం అశ్వని 1,2,3,4 పా॥ భరణి 1,2,3,4 పా॥కృత్తిక 1వ పా॥లలో ఒకటి అయిన మీది మేషరాశి

మీ పేరులోని మొదటి అక్షరం "చూ,చే,చో,ల,లీ,లూ,లే,లో,అ" అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి

మేషరాశి వారికి సంవత్సర ప్రారంభం నుండి 11-8-2016 వరకూ గురువు యోగించును. సంతాన సంబంధ విషయములు, కుటుంబ వ్యవహారము లలో విద్యా సంబంధమైన విషయాలలో చక్కటి అనుకూలత ఏర్పడును. 11-8-2016 తదుపరి సంవత్సరాంతం వరకూ గురువు యోగించదు. అనవసర తగవులు, ఆర్థికంగా నష్టములు, ఋణములు, శారీరక రుగ్మత వలన చికాకులు, మానసిక వ్యధ కలిగించువాడు అగును.

సంవత్సర ప్రారంభం నుండి 25-1-2017 వరకూ శని వ్యవహార ఆటంకములును, ఆర్థిక సంబంధ విషయాలలో వృధా వ్యయమును కలి గించును. 26-1-2017 నుండి సంవత్సరాంతం వరకూ విశేష ధనార్జనను, స్థానచలనమును కలిగించును. కానీ పిత్రు సంబంధీకులకు మంచిది కాదు.

రాహు-కేతువులు సంవత్సరం అంతయూ యోగించును. రాహువు కొద్దిపాటి సంతాన అనారోగ్యం కలిగించు సూచన.

**దోషములు - శాంతులు :**

- ఆరోగ్య సమస్యలు అధికం అయినచో గురువుకు శాంతి జపములు జరుపవలెను.
- వృధా వ్యయము అధికమైన శనికి శాంతి జపములు జరుపవలెను.
- సంతాన సంబంధ సమస్యలు అధికమైన రాహువుకు ప్రార్ధనలు వసరం.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

చక్కటి స్థితప్రజ్ఞత కలిగి ఉందురు. మిత్ర వర్గం పెరుగును. సామాజిక ఉపయోగకర కార్యక్రమాలలో పాల్గొందురు. భాతృవర్గంతో సఖ్యత విషయాలలో జాగ్రత్త అవసరం. దూర ప్రాంతం నుండి శుభవార్త వినుదురు. వ్యాపార రంగంలోని వారికి మంచి ఫలితములు, ఉద్యోగ జీవనంలోని వారికి ఉన్నతి ఏర్పడును. ఈ మాసంలో అశ్వనీ నక్షత్ర జాతకులకు ఏప్రియల్ 12, 14, 21 మరియు మే 1, 3 తేదీలు అనుకూలమైన రోజులు కాదు. భరణి నక్షత్ర జాతకులకు ఏప్రియల్ 13, 15, 22 తేదీలు అనుకూలం కాదు. కృత్తికా నక్షత్రం వారికి ఏప్రియల్ 24, మే 5 మంచి రోజులు కాదు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

ఈ మాసం చక్కటి ఫలితాలను కలిగించును. ఆహ్లాదకర కుటుంబ వాతావరణం ఏర్పడును. పెరిగిన కుటుంబ అవసరముల వలన ధనవ్యయం కూడా పెరుగును. నూతన వాహన యోగం ఏర్పడు సూచన. మీ కంటే పైస్థాయి అధికారులతో లేదా ఉన్నత వర్గముల వారితో స్నేహం ఏర్పడును. మాసాంతంలో అధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనెదరు.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రీకులకు మే 9, 18, 28 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రీకులకు మే 12, 21 మరియు జూన్ 1 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రీకులకు మే 21, 23, 30 తేదీలు మంచివి కావు.

C Copy rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)

డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన

ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2016-2017

# " శ్రీ దుర్ముఖి నామ సం॥ర రాశి ఫలితాలు "

మీకు ఉచితంగా అందిస్తున్న వారు

www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



**3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)**

ఈ మాసంలో అపవాదులను, అవమానములను ఎదుర్కొనవలసి వచ్చును. ఆధ్యాత్మిక చింతన, పుణ్యక్షేత్ర సందర్శన అవసరం. దైనందిన జీవనంలో శ్రమ అధికమగును. మాస మధ్యమున ప్రయాణ సంబంధ ఆరోగ్య సమస్య ఏర్పడు సూచన. సంతాన సంబంధ విషయాలలో మీ ప్రయత్నాలు లాభించును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రీకులకు జూన్ 8, 15, 17 మరియు జూలై 3 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రీకులకు జూన్ 7, 16 మరియు 27 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రీకులకు జూన్ 17, 19 మరియు 28 తేదీలు మంచివి కావు.

**4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)**

అన్ని రంగముల వారికీ ఈ మాసం అనుకూలమైన ఫలితములను కలిగించును. జీవన ప్రమాణములలో అభివృద్ధి ఏర్పడును. శ్రమకు తగిన ఫలితములు, విదేశీ సంబంధ విషయాలలో అనుకూలత, చక్కటి మానసిక స్థితి ఏర్పడును. కళారంగానికి సంబంధించిన వ్యక్తులకు అతి చక్కటి కాలం. కుటుంబ సభ్యుల నుండి ఆశించిన సహకారం లభించును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రీకులకు జూలై 5, 12 మరియు 24 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రీకులకు జూలై 13, 23, 24, 25 తేదీలు మంచివికావు. కృత్తికా నక్షత్రీకులకు జూలై 5, 7, 14 తేదీలు మంచివి కావు.

**5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసం మిశ్రమ ఫలితములను కలిగించును. శుభకార్య సంబంధమైన వ్యయం, ఋణములు ఏర్పరచును. పాత మిత్రులను లేదా దూరపు బంధువులతో కలయిక ఏర్పడును. జీవిత భాగస్వామి సంబంధిత విషయాలలో అనారోగ్యం లేదా తగవులు ఏర్పడును. నూతన రంగ ప్రవేశాలకు ఈ మాసం మీకు అనుకూలం కాదు. పబ్లికేషన్ లేదా ముద్రణా రంగంలోని వారికి ప్రోత్సాహపూరిత కాలం.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రీకులకు ఆగష్టు 9, 11 మరియు 18 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రీకులకు ఆగష్టు 12, 13 మరియు 21 తేదీలు మంచివికావు. కృత్తికా నక్షత్రీకులకు ఆగష్టు 3, 11 మరియు 22 తేదీలు మంచివి కావు.

**6. భాద్రపదమాసం : (2 సెప్టెంబర్ 2016 నుండి 30 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో అవివాహితుల వివాహ ప్రయత్నములు ఫలించును. ఊహించని లాభములు పొందెదురు. చక్కటి కుటుంబ వాతావరణం, కుటుంబ సభ్యులచే గుర్తింపు ఏర్పడును. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న మీ కోరికలు నెరవేర్చుకొనుటకు ఈ మాసం అనుకూలమైన కాలం. భూ సంబంధ, స్థిరాస్థి గృహ సంబంధ క్రయవిక్రయాలు చక్కటి లాభములను ఏర్పరచును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రీకులకు సెప్టెంబరు 5, 15 మరియు 16 తేదీలు మంచిరోజులు కావు. భరణీ నక్షత్రీకులకు సెప్టెంబరు 8, 15 మరియు 17 తేదీలు మంచి రోజులుకావు. కృత్తికా నక్షత్రీకులకు సెప్టెంబరు 6, 9 మరియు 18 తేదీలు మంచివి కావు.

**7. అశ్వీయుజమాసం : (1 అక్టోబర్ 2016 నుండి 30 అక్టోబరు 2016 వరకూ)**

ఈ మాసంలో కార్యమార్గంలో అనుకోని అవాంతరములు, తీవ్రమైన మానసిక ఒత్తిడి, దుర్జన సహవాసములు ఏర్పడును. తల్లితండ్రుల ఆరోగ్య సంబంధ విషయాలు ఆందోళన కలిగించును. అసాంఘిక కార్యక్రమాలు లేదా కోర్టు తగవులలో ఇరుక్కొను అవకాశం ఉన్నది. కావునా జాగ్రత్త వహించవలెను. స్థాన చలనానికి లేదా తత్సంబంధ ప్రయత్నాలకీ ఇది మంచి మాసం కాదు.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రీకులకు అక్టోబరు 3, 5, 13 మరియు 14 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రీకులకు అక్టోబరు 5 మరియు 15 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రీకులకు అక్టోబరు 4, 7 మరియు 16 తేదీలు మంచివి కావు.

C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)

**8. కార్తీకమాసం : (31 అక్టోబర్ 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

గత మాసంలో ఏర్పడిన అననుకూల ఫలితములు నుండి ఉపశమనం ఏర్పడును. ఆదాయం పెరుగును. కుటుంబంలో నూతన సభ్యుని చేరిక ఏర్పడును. విలాసవంతమైన వస్తువులను ఏర్పరచుకొందురు. మీ వ్యతిరేకులు ఎంత ప్రయత్నించినా మీకు నష్టము ఏర్పడదు. స్పెక్యులేషన్‌కు ఇది మంచి మాసంకాదు. ఉద్యోగ జీవనంలో మార్పులు కొరకు ప్రయత్నించవచ్చును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రికులకు నవంబరు 1, 8, 11 మరియు 16 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రికులకు నవంబరు 2, 11 మరియు 17 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రికులకు నవంబరు 10, 12 తేదీలు మంచివి కావు.

**9. మార్గశిరమాసం : (30 నవంబర్ 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో సొంత మనుష్యులతో విరోధములు, ఆరోగ్య సమస్యలు, ప్రయాణములలో అవాంతరములు ఎదుర్కొందురు. శత్రుపీడ, ఆశించిన పనులలో ఆటంకములు, మాట నిలకడ లోపించుట వంటి ఫలితములు పొందెదురు. భాగస్వామ్య సంబంధ వ్యాపారములు చేయువారు జాగ్రత్త వహించుట మంచిది. సంతానం వలన కూడా వ్యయం ఏర్పడును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రికులకు డిశెంబరు 6, 14, 25 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రికులకు డిశెంబరు 9, 15, 17 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రికులకు డిశెంబరు 9, 10 మరియు 25 తేదీలు మంచివి కావు.

**10. పుష్యమాసం : (30 డిశెంబర్ 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసంలో చక్కటి ఆత్మవిశ్వాసంతో ఆశావాద దృక్పదాన్ని ఏర్పరచు కొందురు. ప్రభుత్వ రంగ ఉద్యోగులకు ఈ మాసం చక్కటి కాలం. అధికారుల మన్ననలు పొందెదురు. పదోన్నతిని ఆశించవచ్చును. ధార్మిక విరాళములు ఇచ్చుట ద్వారా సామాజిక గుర్తింపు పొందెదురు. కుటుంబ సభ్యుల అనారోగ్యం ఆందోళన కలిగించును. ప్రయాణములు లాభించును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రికులకు జనవరి 2, 4, 10 మరియు 21 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రికులకు జనవరి 11, 13, 20 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రికులకు జనవరి 14, 22, 24 తేదీలు మంచివి కావు.

**11. మాఘమాసం : (29 జనవరి 2017 నుండి 26 ఫిబ్రవరి 2017 వరకూ)**

మీ ఆలోచనలు కార్యరూపం దాల్చుటకు ఈ మాసం చక్కటి కాలం. మీ సృజనాత్మకత వలన చక్కటి గుర్తింపు పొందెదురు. ప్రేమ వ్యవహారములకు, వివాహ ప్రయత్నములకు ఇది అనువైన కాలం. సంతాన సంబంధ ప్రయత్నాలు ఫలించును. జీవిత భాగస్వామితో చక్కటి సఖ్యత ఏర్పడును. రచనా రంగంలోని వారికి చక్కటి గుర్తింపు లభించును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రికులకు జనవరి 31 మరియు ఫిబ్రవరి 7, 16 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రికులకు ఫిబ్రవరి 1, 9, 17 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రికులకు ఫిబ్రవరి 10, 18, 20 తేదీలు మంచివి కావు.

**12. ఫాల్గుణమాసం : (27 ఫిబ్రవరి 2017 నుండి 28 మార్చి 2017 వరకూ)**

సంవత్సరం మొత్తం మీద ఈ మాసంలో విశేష ధనార్జన లేదా వారసత్వ లాభములు ఏర్పడును. మీ వృత్తి జీవనంలో నిర్లక్ష్యం వలన మాటపడుదురు. ఉపయోగించే బాషలో జాగ్రత్త అవసరం. బంధు వర్గం వలన లాభములు ఏర్పడును.

ఈ మాసంలో అశ్వనీ నక్షత్రికులకు ఫిబ్రవరి 27, మార్చి 6, 8, 17 తేదీలు మంచివి కావు. భరణీ నక్షత్రికులకు మార్చి 7, 16, 18 తేదీలు మంచివి కావు. కృత్తికా నక్షత్రికులకు మార్చి 2, 8, 10, 19 తేదీలు మంచివి కావు.

**శుభం**


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com